# కోటు

నల్లపాటి గంగాధరంగారికి ఒకే కోటు ఉన్నదనే విషయం అందరికీ తెలుసు. ఆయన హేవిళంబినామసంవత్సరంలో ఆ కోటు కుట్టించినట్లు నిదర్శనాలు ఉన్నవి. మరికొందరు "కాదు అంతకుపూర్వం విజయనామ సంవత్సరంలో కుట్టించినట్లూ నూరిపెల్లి ముత్త్యయ్యసెట్టి కొట్లో కొన్నట్లూ ప్రబల నిదర్శనాలుచూపి కోటుయొక్క జన్మకాలం వెనుకకు జరుపుతున్నారు. అదీకాక అన్నిటికంటె ప్రబల సాక్ష్యం ఆయన ధర్మపత్ని. ఆమె మాపెద్దబ్బాయి పుటకలకు ఆకోటు చూచిన జ్ఞాపకం అని చెపుతున్నది. పెద్దఅబ్బాయికి ఇరవైఆరు సంవత్సరములు కాబట్టి ఆకోటు ఇరవైఆరు సంవత్సరములకు పూర్వపుది అని మాత్రం ఒప్పుకోవాలి. ముత్త్యయ్య సెట్టిలెక్కలను బట్టిచూస్తే ముప్ఫయి సంవత్సరములు అని తేలుతుంది. ఈ రెండిటికి సమన్వయం ఎల్లాగని ఒక ఆయన్ని అడిగితే ఆయన ఒక విధంగా సమన్వయం కల్పించాడు. అది ఏమిటంటే ఆకోటు ఆయన పెద్దఅబ్బాయి పుటకలకు పూర్వమే కుట్టించి ఉంటాడు. కాని అప్పుడప్పుడు వేసుకోవటంవల్ల ఆమెకు ఆవిషయమైజ్ఞాపకం లేదు.

F. సుందరరావుగారి డయిరీ మరొకసాక్ష్యాన్ని ఇస్తున్నది. మన కోటు విషయమై మాట్లాడే కాలానికి ముప్ఫయి సంవత్సరములకు పూర్వం ఆయన సజీవుడై



ఉండేవాడు. ఆయన ఒకరోజు ఒక బహిరంగసభలో గంగాధరంగారిని కలిసికొన్నట్లూ ఆయన అప్పటికి కొద్దిరోజుల క్రిందనే కుట్టించిన పూలుకోటు విషయమై ప్రసంగించినట్లు తన జీవిత చరిత్రలో వ్రాసుకొన్నాడు. కాబట్టి దీన్నిబట్టి చూస్తే ఆకోటు ముప్ఫయి సంవత్సరములకు లోపున కుట్టించిన కోటు కాదని తేలుతున్నది. ఇంటర్నల్ ఎవిడెన్సునుబట్టి చూస్తే కోటు తప్పక పురాతనమైనదని తేలుతున్నది. ఆ కోటు జేబులో దొరికిన వస్తువులన్నీ ఆయన తదనంతరం తీసి ఒకచోట వేశారు. అందులో కనుపించిన వస్తువులను ఆధారం చేసుకొని కొంత చరిత్రనిర్మాణం చేయవచ్చు. ఆకోటులో దొరికిన ఆస్తివివరం.

౧ కంపినీనోటీసులు జేబులో అడుగునపడి నలిగినవి కొన్ని
౨ విరిగిపోయిన పాళీలు మూడు
3 ఆవూళ్ళో కొంతకాలంకిందట సబ్‌జడ్జీగారింట్లో వివాహ సందర్భంలో పంపిన ఆహ్వానపత్రిక ఒకటి
౪ ఒక చిమ్మట కళేబరము
౫ సాలీడు కుటుంబసహితంగా
౬ కొన్ని సర్కసుకంపినీ నోటీసులు

కొంతమందికి ఈజాబితా చూస్తే నవ్వువస్తుంది. కాని నేచెప్పబోయే విషయాన్నిబట్టి మీరు హడలిపోవాలె. ఈమధ్య ఎవరో శాస్త్రిగారు నాటకాలవిషయము గాలించి ఒక పుస్తకం వ్రాశాగట. ఆసందర్భంలో ఏనాటకసమాజము

ఎప్పుడు పుట్టిందో, ఎప్పుడు అంతరించిందో, అప్పటి ప్రసిద్ధ నటకులెవరో అప్పుడుగల రేట్లవివరము, ఇత్యాదివిషయములు వ్రాశారట. ఆసందర్భంలో ఒకకంపెనీ ఎప్పుడు పుట్టిందో ఎప్పుడు అంతరించిందో తెలియక విచారపడుతూ ఉండగా—ఆంధ్ర భారతిలో "విచిత్రమైన వస్తువులు—గంగాధరంగారి జేబులో దొరకినవి" అనేటువంటి ప్రకటనజూచి బెజవాడ వచ్చి ఆ కరపత్రములను విప్పిచూడగా—ఆయనకు బోలెడువిషయం దొరికిందట. ఆకరపత్రములలో ఫలాని వారు ఫలాని పాత్రవహించినారనేవిషయం, అప్పట్లో రేట్లవివరము నిర్వివాదముగా తేలిపోయింది. ఒకాయన నేనెప్పుడూ కృష్ణునిపాత్రధరించలేదని గ్రంథకర్తగారితో వాదించగా ఆయన 1891 సంవత్సరంలో కృష్ణునిపాత్రధరించినట్లు కరపత్రములవల్ల నిరూపించి జయముపొందారు. అదిగాక ఆంధ్రదేశచరిత్ర నిర్మాణమునకు ఆవస్తువులు ఎంతో ఉపయోగమని కొంతమంది గట్టిగా ఆలోచిస్తున్నారు.

ఆకోటుతో అనేకవ్యవహారాలు జరిగినవి. ఆకోటుతో ఆయన ఉద్యోగంచేసిన కాలంగడిచింది. ఎన్ని కోర్టుల్లోనో ఆకోటు కనిపించింది. జీవాత్మ పరమాత్మలో ఏలాగైతే సారూప్యం పొందుతుందో అలాగే ఆకోటులో ఆయనవ్యక్తి ఐక్యమయింది. కోటును ఆధారపడి శరీరము ఉన్నదా శరీరాన్ని ఆధారపడి కోటు ఉన్నదా అనే విషయం తర్క. శాస్త్రజ్ఞులకు వదలి వేద్దాం. కాని పొగను



చూచి అక్కడ అగ్నిఉండాలని ఎల్లాఊహిస్తామో అల్లాగే ఆకోటును జూచి గంగాధరంగారి ఉనికిని ఊహించవచ్చు. ఇతరులు ఆయనను తెలియనివారు ఉన్నారనుకోండి. మరొకాయన ఆయన విషయమై చెప్పేసమయంలో గంగాధరం గారివల్ల ఈపని అవుతుంది అంటారు. ఎవరండీ ఆయన అని అడిగితే ఎరగరండీ ఆవూలుకోటు ఆయనను అన్నారా ఒహో ఆయనా అని గుర్తించని వారుండరు. ఆయన ఆకోటు అంతకాలం వేసుకోవటంవల్ల కొంతమంది ఆయనను పరిహాసం చేశారు. ఆయన భార్యకూడా—ఆకోటు పారేసి ఇంకో కోటు వేసుకొందుహూ అన్నది.

—ఎందుకే ఆకోటు పారవేయటం

—ముసలి దయిపోయింది!

—అయ్యో వెర్రిదానా నాకు ముసలివస్తువులమీద ప్రీతి నేనుండేది ముసలిఇల్లు. కోటు ముసలికోటు. పెండ్లాము ముసలిపెండ్లాము. ఇటువంటి ప్రేమ నీకేలాభం.

అని అన్నాడని ప్రసిద్ధంగా చెప్పుకొంటారు.

కొంతకాలం అయిన తరువాత ఆకోటు విషయమై కోర్టులో తీవ్రమైన చర్చజరిగింది. ప్లీడరు గుమస్తా లంతా కలిసి ఆకోటు ఎల్లాగయినా వదిలించే ఉపాయం చూద్దామన్నారు. అయితే అసాధ్యమని తోచింది. ఆకోటు ఆయనను వదలదు. అనగా ఆయన ఆకోటును వదలడన్నమాట. 'ఇంట్లో ప్రవేశించి కోటుదొంగతనంగా తీసికొని పోయి పారవేద్దామని

కొందరు ఆలోచించారు గాని ఆయన వీళ్ళమీద క్రిమినల్ చర్యజరిపి హైకోర్టుదాకా వెళ్లుతాడని భయపడ్డారు. ఆఖరుకు వాళ్ళు మంచిమీదనే కార్యం జరపాలని నిశ్చయించుకొన్నారు. ఒక డిప్యుటేషన్ బయలుదేరి ఆయన దగ్గరకువెళ్లి "అయ్యా మీరీకోటును తొలగించి మరోకోటు కుట్టించుకోవలసింది. దానిక్రింద అయ్యేఖర్చులు మాప్లీడరు గుమస్తాల సంఘము భగించుకొంటుంది" అన్నారు. దానికి ఆయన నవ్వి ఆకోటు అంటె ఏమనుకొన్నారేమిటి అర్జునునికి గాండీవము ఎల్లాగో, కృష్ణునికి సుదర్శనం ఎల్లాగో నాకు ఈ కోటు అటువంటిది. దొరలు సహితం మ్యారేజిగిఫ్ట్ అని ఉంగరం అటువంటిది ఎల్లప్పుడూఉంచుకొంటారు. ఇది నావివాహంలో అరణంగా ఇచ్చినవస్తువు. అని నవ్వుతూ సమాధానం చెప్పాడు.

ఆకోటు ఇన్నిరోజులు ఆయనకు ఎల్లాసరిపోయిందని కొంతమంది బుద్ధిమంతులకు సందేహం కలిగింది. అప్పుడు ఒక కమిటి తయారయి ఆకోటును తెప్పించి పరీక్షించారు. చాలాసేపు వాదనలు జరిగినవి. ఆఖరుకు తేలినవిషయము "ఆకోటు ఆయన కుట్టించుకొనేటప్పుడే వొదులుగా కుట్టించుకొన్నాడు. రెండోది, నడుముదగ్గరా, పక్కలనూ, కుట్లువిప్పి కోటు యొక్క వైశాల్యాన్ని వృద్ధిచేసినట్లు తెలుస్తున్నది. ఎట్లాగంటె మిగతాభాగములు నల్లబడి బాగామాసినవి. కుట్లు విప్పిన ప్రదేశం 'అంతగా మాయలేదు."



అక్కడక్కడ కోటు బొక్కలుపడ్డది, 'ఆరంధ్రములు కోటు యొక్క సౌందర్యానికి లోపం' తెచ్చినవి. అని ఆయన ఎప్పుడూఅనుకోలేదు. తూట్లుపడ్డప్పటికిని వానివల్ల క్రొత్త ఉపయోగం కలిగింది. దేహానికి గాలిసోకింది.

## ౨

ఇట్లా జరుగుతూ ఉండగా ఒకరోజున ఆయనకు ఒక కొత్త కోటు కుట్టించుకోవలెనని బుద్ధిపుట్టింది. ఎందుకు పుట్టిందీ అంటే నేనేమి చెప్పేది. ఆవేళావిశేషం. ఒకరు కుట్టించుకోమని ప్రోత్సాహపెడితే వినే రకంకాదు. ఆయనకే బుద్ధిపుట్టింది. దానిధర్మాన ఇంటివద్దనే ఏగుడ్డ కుట్టించుకొందామా అని మనస్సులో ఆందోళనపడ్డాడు. మనస్సుకు ఏమి సమాధానం కుదరలేదు. భార్యనడిగిచూస్తె ఆమె "నాకేమి తెలుస్తుంది. ఎవరైన మగవాళ్ళను అడగండి" అన్నది. ఇద్దరు ముగ్గురు స్నేహితుల దగ్గర ఆవిషయమై ప్రస్తావన తెచ్చాడు.

ఏమండీ ఇప్పుడేమైన మంచి కోటుగుడ్డలు అమ్ముతున్నవి!

ఒక ప్లీడరు గుమాస్తా అన్నాడు. నదురు బెదురు లేకుండా "ఎప్పుడు మంచికోటుగుడ్డలు అమ్ముతునే ఉంటవి. మీరు కుట్టిస్తారా ఏమిటి చెప్పండి. ఒకటోరకంగుడ్డ తెప్పిస్తాం ఒకరోజు పనిమానుకొని అయినా సరే"

ప్లీడరుగారుపబ్బ్ ఏదో "అనుకొంటున్నాను. అయినా ఇప్పుడు కాదులెండి." అన్నాడు.

గుమాస్తా ముఖం చిట్లించుకొని వచ్చాము. ఇప్పుడు కుట్టిస్తాననుకొని సంతోషపడ్డా ననుకొన్నా"నన్నాడు.

గంగాధరంగారికి కోటు కుట్టించుకోవలెనని నిశ్చితాభిప్రాయం కలిగింది. ఏమైనా కానీమని తెగించాడు. ఆ కొత్తకోటు వేసుకొని చేతులో నల్లకర్రపట్టుకొని సాయంత్రం షికారు వెళ్ళితే ఎల్లాఉంటుందో అని ఊహించుకొని సరదాపడ్డాడు. ఆ సౌఖ్యాన్ని ఊహించుకొని గుటకలు మింగాడు.

బజారులోకి వచ్చాడు. అంతా ఆయనను గౌరవించి పిలిచారు. ఇదివరలో తనవద్దకు ఏదో కోర్టుపనిమీద వచ్చిన నరసయ్య దుకాణంమీదికి వెళ్ళాడు. షాహుకారు మంచి మంచిరకముల కోటుగుడ్డలన్ని గబగబాతీసి ముందుపడేశాడు.

అందులో ఒక రకరి గుడ్డతీసి

ఇది ఇచ్చేమాట చెప్పవోయి.

ఎబ్బే నా తోడండీ—

అహా ఏమైన తగ్గిద్దూ.

ఎబ్బే! మీకేమైనాఎక్కువ చెప్పానన్నా అభిప్రాయం అందరకంటె ఒక అణా తక్కువ చెబుతానుగాని ఎక్కువ చెబుతానా. రాక.రాక వచ్చారు. అని లొడలొడ అనేశాడు కోమటి.

పంతులుగార్కి ఆ మాటలు తెలియలేదు.



"గుడ్డ అయినా ఏమంత......" అన్నాడు పంతులు.

"మీరు అల్లా అనాల్సిన పనిలేదండీ. ఈరకంగుడ్డ ఈ వూళ్ళోనే లేదండి."

"మరి నీకెట్లా వచ్చింది."

"బొంబాయినుంచి తెప్పించానండీ తమబోటి గొప్పోరికి కావాలని మిగతా దుకాణాలల్లో రవికగుడ్డలే కాని గొప్ప వారికి కావలచిన మంచి రకాల గుడ్డలుండవండీ."

పంతులు మళ్లీ మాట్లాడలేదు. కుట్టుపనివానిని పిలిపించి ఎంతకావాలో పట్టవోయి. గుడ్డముట్టుకు అనవసరంగా తియ్యకేం. నీకు కూలి కావాలంటే ఒక అణా ఎక్కువ పుచ్చుకో అన్నాడు.

## 3

విదియూ సోమవారం రోజున మంచిదని కోటుకు పసుపురాసి కోర్టుకు బయలుదేరినాడు. పంతులు కోటు వేసుకొనేసమయాన పన్నెండుగంటలు టాంగ్ టాంగ్‌న కొట్టారు. ఇది విజయసూచకంగా గ్రహించి కోటు ధరించినాడు. అక్కడక్కడనున్న కుఱ్ఱపిల్లలు గుంపులు గుంపులుగా జేరి యేమిటో గుసగుసలు మొదలుపెట్టారు. మరికొందరు ఆయనవంక తేరి పారచూశారు. ఆఫీసుకు వెళ్ళిన కొంచెము సేపటికి ఆడవాళ్ళు గుంపులు గుంపులుగా బయలుదేరి ఆయనభార్యనుకలుసుకొని

—ఏమమ్మాయి పార్వతమ్మా? మీఆయన కొత్తకోటు కుట్టించాడే. కనులపండువగా ఉందిగాదు! ఇంకేం నీవుకూడా ముస్తాబుగా. నవమన్మథుడు లాగఉన్నాడమ్మా నీభర్తఅన్నది

—మరొకామె మీఆయన కొత్తకోటు వేసుకుంటే యెంతబాగున్నాడమ్మా అన్నది.

అంతట పార్వతమ్మ నవ్వుతూ ఏమమ్మా అంతాఅల్లాగే అంటున్నారు. దిష్టికొడుతుందేమో అన్నది. యీభాగ్యేమేండ్ల ఆయనకుదిష్టి యేమిటమ్మాఅని మంగమ్మ నవ్వుతూఅన్నది.

ఆరోజుకోర్టు కళకళలాడింది. ప్రతిగుమస్తా సంతోషించాడు. ప్లీడర్లు ఒక్కొక్కరుగా వచ్చి ఆయనకు షేకుహాండు యిచ్చారు. జడ్జిగారు యీరోజున గంగాధరంగారు రాలేదేం, అన్నారు. వచ్చారు: అదేమండీ అన్నాడు గుమస్తా. ఆయనవేపు చూపుతూ. ఆహా యేమిటిదీ మాకన్నులపండువ అన్నాడు జడ్జి. అంతాఘక్కుననవ్వారు. ఆరోజు సెలవు యిప్పిస్తేబాగుంటుందని యెవరోఅన్నారు. జడ్జిగారామోదించి వెంటనే కోర్టు మూశారు. అందరూసంతోషంతో యింటికి వెళ్లారు.

ఒకప్లీడరు గుమాస్తాయింటికెళ్లి చొక్కాలు విడుస్తుంటే భార్యవచ్చి యివ్వాళ్ళ యేమి మాభాగ్యం యింతవేగం దర్శనమిచ్చారు.' అంటే మాప్లీడరుగారు కొత్తకోటు కుట్టించుకున్నారు. అందుకని శెలవుఅని, ఆరోజు భార్యతో చాల సేపు ఆయన కులాసాగామాట్లాడాడట. ఏరోజు అయినా ఆ



మాత్రం తీరికఉంటేగాపాపం!

పార్టీలు యింకొకరోజు ఆవూళ్లో వుండవలసివచ్చినదని వినుకొని వంటవూటింట్లో వుంటామనిచెప్పారు. యింకొకవూట ఏంనాయనా వాయిదావేశారా అన్నది'ఆమె. నాయిదాకాదు వల్లకాదుకాదు ఎవరోప్లీడరు కొత్తకోటు కుట్టించుకున్నాడట: అందుకని—
సంతోషంతో కోర్టుమూశారు. అన్నారు.

ఈసంగతి ఊరంతా తెలిసింది స్కూలుపిల్లలు సాయింత్రంబడినుండివస్తూ 'Three cheers to Mr. Gangadharam and to his new coat' అని అరిచారు.

ఆకోటు వేసుకొని అరోజు కాఫీహొటలుకువెళ్ళాడు. దొరస్వామిఅయ్యరు ఆశ్చర్యపోయినాడు. అక్కడ కూర్చున్న ఒక ప్లీడరుగుమాస్తా "పంతులుగారికి టీ కావాలేమోకనుక్కోండోయిఅన్నాడు. దొరస్వామి అయ్యరు పంతులుగారికి టీకంటె మంచికిళ్ళే ఎక్కువ ఇష్టంఅన్నాడు. వాళ్లరోగం కుదిరేటట్లు పంతులు అరణాఇచ్చి అరకప్పు "టీ" తెప్పించి ప్లాస్కా గంటసేపు కొంచెం కొంచెంగా త్రాగాడు. దానితో దొరస్వామి అయ్యరకు పరాభవంకలిగిందని ఆయన అనుకొన్నాడు.

గంగాధరంగారికి అపరిమితానందంగా ఉంది. క్రొత్తకోటు విషయమై కలిగిన సంతోషానికి మేరలేదు. ఎన్నాళ్ళకెన్నాళ్లకు ముప్పయి సంవత్సరాలకు ముచ్చటగా కోటుకుట్టించుకున్నాడు! ఆయన ఆనందాన్ని ఎవరు వర్ణించగలరు. ఆరోజు

ఆయన ఆకోటు వేసుకొని బయలుదేరేసరికి ప్రపంచమంతా ఆనందమయంగా కనిపించింది. ప్రతివాడూ చిరునవ్వుతో ఆయనను పలుకరించాడు. ప్రతిబాలుడికీ ఆయనను చూడడముతోనే ముఖంచేటంత అయ్యేది.

మనుష్యులన్న మాటేమిటి, పూలు ఆయనను చూచి నవ్వినవి. గులాబినవ్వింది. బంతినవ్వింది. మల్లెచిరునవ్వునవ్వింది. చామంతి ఆయనవంక చూచింది. పారిజాతం పకపకమన్నది. కోయిలసంతోషంతో పాడింది. ఇంతఎందుకూ ప్రకృతి అంతా ఆనందమయంగా కనిపించింది.

ఆయన పెద్ద బజారులోకివెళ్లాడు. శివాలయంల్లోకి వెళ్ళి నమస్కారం చేశాడుదేవుడికి. కృష్ణదగ్గర స్నేహితుల్ని కలుసుకొన్నాడు. ఇదివరకు ఆయనను చూచి తొలగి పొయ్యేవాళ్ళంతా ఆయనను కలుసుకొని కులాసాగామాట్లాడినారు. ఆయన జీవితం సౌఖ్యానికి పట్టుకొమ్మ అనిపించింది. కృష్ణ గోడమీద కూర్చున్నాడు. కృష్ణాతరంగమాలికలు చక్కని గీతాలు పాడినవి. సూర్యుని అరుణకాంతులు నీటిమీదపడి బంగారు నీరుపోసినట్లు అయినది. జగత్తు ఆనందమయంగా కనిపించింది. అస్తమయమయింది. చీకట్లు కమ్మినవి. జడ్జీగారి యింట్లో విందు. గంగాధరంగారు కోటు కుట్టించారని సంతోషంతో ఆయన విందు ఏర్పాటుచేశాడు. ఆ విందుకు వేళ అయింది. అందుకని వేగంగా నడవటం మొదలుపెట్టాడు.



ఆఅంధకారంలో ఆ క్రొత్తకోటు లీనమైపోయింది. తెల్లని గడియారపు గొలుసు మాత్రం మెరుస్తున్నది. కోటు మట్టుకు కనిపించలేదు. వెంకయ్యగారికి భయంవేసింది. కోటు ఉందా లేదా అని? ఉంటే ఎందుకు కనుపించదనుకొన్నాడు. అజ్ఞానాంధకారం మనలను ఆవరించుకొనడంవల్ల ఎల్లాగైతే భగవంతుణ్ని చూడలేమో అలాగే యీ అంధకారంలో తన కోటు కనుపించలేదని అనుకున్నాడు. జేబులో నిప్పుల పెట్టె వెలిగించి చూచేసరికి కోటు నిగనిగలాడుతూ కనుపించింది. ఆహా యింతేగదా! అన్నాడు. ఇల్లాగా జ్ఞానం అనే దీపం అజ్ఞానాంధకారాన్ని పటాపంచలు చేస్తుందిగదా అనుకొన్నాడు. ఆవెలుగులో ఆకోటు మెరుస్తున్నది. వేగంగా నడిచి జడ్జిగారింటికి చేరాడు. గంగాధరంగారినిచూచి విస్తళ్లు వేశారు. అంతా కోట్లువిప్పి మడిగట్టుకున్నారు. గంగాధరం గారు కోటువిప్పటానికి సందేహించారు. ప్రియమైనవస్తువును విడవటానికి ఎవరికైనా కష్టం కలుగుతుంది. కోటు తన ప్రక్కనే పెట్టుకొని భోంచేద్దామా అనుకున్నాడు. మళ్ళీ ఆ ఉద్దేశాన్ని మార్చుకున్నాడు. ఎల్లాగైతేనేమి! కోటువిప్పాడు. అన్నికోట్లు వంకెలకు తగిలించి వున్నవి. కొన్ని నల్లవి కొన్ని తెల్లవి వాటితో ఈకోటునుంచటానికి అతనికి మనస్కరించలేదు. దానిని వేరేగదిలో జాగ్రత్తచేశాడు.

భోజనశాలలో భోజనానికి కూర్చున్నాడు. విందుజరుగుతున్నది. భోజనసమయంలో గంగాధరంగారి పంచప్రాణాలు

కోటుమీదనే ఉన్నవి. భోజనానంతరం కోటుకొరకు వేగంగా గదిలోకి వెళ్లాడు. వంకెన కోటు లేదు. గుండెలు దడదడ కొట్టుకున్నాయి. క్రిందపడ్డదేమోనని అక్కడ చూశాడు. ఎక్కడా లేదు. ఇంకేముంది కొంపమునిగిందని కెవ్వున కేకవేశాడు. స్త్రీ డర్లుఅంతా వచ్చారు. ఇల్లంతా వెతికారు. దొడ్డిఅంతా శోధించారు. ఇదివరలో పోయిన వస్తువులు ఏమేమో కనిపించినయి గాని కోటుమట్టుకు కనిపించలేదు. నౌకర్లను బెదిరించాడు. వాళ్లు ఏడుపు మొహాలతో ఏమీ యెరగమని చెప్పారు. ఒకముసలివాడు 'బాబూ, మీరు చెప్పినట్లు నేను హాలులో కూర్చుని ఆఫీసర్ల గుడ్డలన్నీ కాపాడుతున్నాను. ఆయన కోటు యీడుండే యాడికిపోయేదికాదు." అన్నాడు గంగాధరంగారు తనకోటు అక్కడ పెట్టక వేరే పెట్టినందుకు తన్ను తాను నిందించుకున్నాడు. ఎవరో దొంగిలించినారని నిశ్చయించుకున్నాడు. మూడువందల ఎనభయ్యో సెక్షను ప్రకారం అతనిమీద క్రిమినల్‌గా చర్య జరపవచ్చునని తోచింది. కాని అసలు దొంగ ఏడీ! వర్జంచూసి తొడుక్కున్నా కోటు పోయిందేమబ్బా అని సందేహం కలిగింది.

ఆ కటిక చీకట్లో ఒక్కడే బయలుదేరాడు. పిచ్చివాడిలాగ పరుగెత్తడం మొదలుపెట్టాడు. దూరాన ఒకవ్యక్తి కదులుతున్నది. పరుగెత్తిపోయి కలుసుకున్నాడు. అతను దొంగని అభిప్రాయపడ్డాడుకాని, అతను యితనికి స్నేహితుడే అయినాడు. ఏమిటి గంగాధరం ఇల్లావచ్చావు, అని ఆశ్చర్యముతో అడిగాడు.



"ఇంకేముందినాయిన్నా, నాకొత్తకోటు ఎవరో ఎత్తుకెళ్ళారు" అని దీనంగా అన్నాడు గంగాధరం. పాపం ఆ స్నేహితుడికి విచారంవేసింది. 'ఎవరికి విచారంవెయ్యదు. ఏ మానవుని హృదయం కరగదు! ముస్తైఫయేండ్లకు ముచ్చటగా కోటుకుట్టించుకుంటే ఆకోటు పోవడమా! నేను వస్తానుపద దొంగను పట్టుకుందాము' అన్నాడు. ఇద్దరుకలసి ఆచీకట్లో ఆ వూరంతా వెతికారు. దొంగ కనిపించలేదు. ఊరంతా ఈయనకోటు పోయినసంగతి తెల్సిసింది.

బెజవాడ వీధులలో చినిగిపోయిన బట్టలుకట్టుకొని పాతపూలు కోటు వేసుకొని పాలిపోయిన మొహంతో తిరుగుతున్నాడు. చింతాముద్రితలలాటంతో, అశ్రుజలపూరితనేత్రాలతో ఆయన కనుపించుతాడు. ఆయననుజూచి కంటతడిపెట్టని మానవుడులేడు. గుంటవెధవ లెవరో ఆకోటుదొంగిలించి ఉంటారు. వాడి........తగులడ యింతయిార్ష్యా? ధియీత తుంటగితనమా? ఒకవేళ వాళ్లు తమాషాకు తీసుకొని వెళ్ళి తిరిగి గప్‌చిప్‌గా తనయింట్లో వంకెలకు తగిలించుతారేమో అనే ఆశ ఆయనను ఎంతకాలమో బాధించినది. ప్రొద్దున్నే లేవడంతోనే నేరుగా వంకెల దగ్గరకు నడచి చూచేసరికి కోటు కనిపించదు. మానవుడికి! రోజు యిల్లాగే జరిగింది. ఆరోజు నిరుత్సాహంతో వెళ్లి పొయ్యేవాడు.

ఆకోటు ఆయన కళ్లల్లో మెలుగుతూ ఉండేది. నల్లగా నిగనిగలాడుతూ నిక్షేపంలాగ ఉండేకోటు ఎల్లాగ మరిచిపో

వటం. మరిచి పోదామన్నా మరుపురాదు. రేయింబవళ్ళూ ఆయనకు ఆకోటు కనుపించేది. ఒకప్పుడు జడ్జిగారివంకెల మీద కనుపించేది. మరొకప్పుడు తనదొడ్లో జామచెట్టుమీద కనుపించేది. మరొకసారి తనకళ్ళముందు నడిచేది.

ఆయనకు స్వప్నంలో ఆకోటు అనేకరూపాలతో కనుపించింది. ఒకప్పుడు ఆయన కాకోటు కృష్ణలో పడిపోయినట్లుమెల్లగా మునుగుతున్నట్టూ తాను దానికోసం నీళ్ళలోనికి పోగా కాలు జారినట్లు కల. ఇంకోమారు ఆకోటే బజారులో నడుస్తున్నట్టు కల. మరొకమారు అది ఆకాశంలో విమానంవలె ఎగిరి పోతున్నట్లూ, దాని అంచులు గంధర్వులు పట్టుకొని తీసికొని పోతున్నట్లు కల. మరొకమారు ఇంకొక కల. ఆకలలో పంతులు కోటు దొంగిలించిన దొంగను వెతుకుతూ వెళ్ళి సప్త సముద్రాలు దాటాడు. ఇంద్రలోకం చేరాడు. అక్కడ దొంగ కనిపించాడు. అతడు ఆకోటు వేసుకొని రంభాతిలోత్తమలతో సౌఖ్యం అనుభవిస్తున్నాడు. పంతులుకు పళ్ళుమండింది. తుపాకిబారుచేసి వాడిని ధాంసకాల్చివేసి ఆకోటును లాక్కున్నట్లు అప్పుడు దేవతలు పుష్పవర్షం కురిపించినట్లు కల కన్నాడు. నిద్ర లేచేసరికి ఆతని కళ్ళలో ఆనంద బాష్పాలున్నవి.

ఆయన బజారులో వెళ్ళుతూ హఠాత్తుగా ఆగి ఒకరికోటు చూచి అది తనదేమో అని భ్రమించేవాడు. మళ్ళీ ఏమనుకునేవాడో ఏమో తిరిగి తనదారే వెళ్లేవాడు. అది ఏదో



బొంతామె. తనది నిగనిగలాడే కోటామె. మరొకసారి ఒకప్లీడరుగుమస్తాను అమాంతంగా నడిబజారులో ఆపి నాకోటు నీకెట్లావచ్చిందని అడిగాడు. పాపం అతను పెద్దమనిషితో కలహం ఎందుకని ఊరుకున్నాడు. కాని మరొకడైతే ఏమి జరిగేదో.

ఒక రోజు ఎవరో యిద్దరు రహస్యంగా మాట్లాడుకుంటూంటే పొంచి ఆ రహస్యప్రసంగము విన్నాడు. వాళ్ళు తన కోటు విషయం మాట్లాడుతున్నారని యితనిభ్రమ. అయితే అది కాంతావిషయికమైన సల్లాపము అయింది. నిరుత్సాహముతో వెళ్లిపోయినాడు. అతని మానసికవృత్తులు దారితప్పినవి. చెట్లమీద, పుట్లమీద, గోడలమీద తనకోటు నడుస్తున్నట్లు తన్ను వెక్కిరిస్తున్నట్లు భ్రమపడేవాడు.

ఇంతకూ ఆదుర్దా అమితజాగ్రత్త దీనికిమూలం. పాపం ఆయన అందరితోపాటు ఆకోటు హాలులో విడిచిపోయినట్లయితే యింత విపరీతం జరుగకపోయ్యేది? మావూళ్ళో ఒక కమ్మపెద్దమనిషి అనుభవం జ్ఞప్తికి వస్తుంది. ఆయనకు, కొత్తగా పెండ్లిఅయింది. వివాహసమయంలో ఆయనగారికి, ఒక గొడుగు అత్తవారు యిచ్చారు. ఆగొడుగును ఆయన బహు జాగ్రత్తగా కాపాడుకొన్నాడు. తన స్వగ్రామంవచ్చే సమయంలో దారిలో వానతగిలింది. ఆవానలో తనగొడుగు తడిసి పోతుందని పాతగుడ్డలూపైఉత్తరీయందానికిచుట్టి బహు జాగ్రత్తగా యింటికి తీసుకొనివెళ్ళి నడిమిదూలానికి వేలాడ తీశాడు. తరువాత సంవత్సరాదపండుగకు అత్తవారింటికి వెళ్ళేటప్పుడు గొడుగు వేసుకొందామని పాతగుడ్డలుతీసి గొడుగు విప్పేసరికి ఫుటఫుటామని గొడుగుబెత్తాలు విరిగిపోయి

నవి. పాపమతనికి కళ్ళనిండా నీళ్ళొచ్చినవి. అలాగే గంగాధరంగారి స్థితి సంభవించింది.

మళ్లీ పాపం ఆయన పూర్వకాలపు కోటు పెట్టెలోనించి తీసి వేసుకొన్నాడు. కోర్టులో తిరిగే ఆకోటు కనపించింది. ప్లీడర్లు అంతా కోటు పోవడం మీదురదృష్టంకాదు మాదే అని అన్నారు. ప్లీడరుగుమస్తాల మొహాం వాడిపోయింది. గంగాధరంగారికి ప్రపంచం అంతా దుఃఖమయంగా కనపించింది. గుడిలోకి వెళ్లాడు. దేవుడు వున్నాడా, లేడా అని సందేహాం కలిగింది. ఉంటే తనకింత అన్యాయం జరగదని పించింది. కృష్ణదగ్గర అతనికి ఏదీ సంతోషం యివ్వలేదు. తిరిగి యింటికి వచ్చాడు. అతనికి ఆకోటుపోవడంచేత జీవితం దుఃఖభూయిష్ఠం అయినట్టు కనుపించినది.

ఆయన అలాగే పిచ్చివాడివలె తరువాత యిరవై యేండ్లు బ్రతికాడు కాని ఆకాలంలో వక్కతూరి అయినా చిరునవ్వునవ్వినట్లు నిదర్శనాలు లేవు. అతను చనిపోయినతరువాత ఆకోటు కుమారుడు తొడుక్కోవాలని ఉద్దేశపడ్డాడు కాని సాగలేదు.

ఆకోటు బెజవాడ మ్యూజియంకు పంపమని కొందరు కోరారు కాని అది జరగలేదు. ఆకోటుజేబులలో ఉన్న వస్తువులను పూర్తిగా పరీక్షచేసి వాటిని పూర్తిగా ఉపయోగించటకు ఒక కమిషనును నియమించడానికి తీవ్రమైన ఆలోచనలు జరుగుతున్నవి.

# తేనీరు

—కాంతం, కాంతం, తలుపు!

లోపలినుంచి కాంతం వచ్చి తలుపుతీసి తేనీళ్ళు తయారయినవి-అన్నది.

—తీసుకురా.

—లోపలికి దయచేయవచ్చు.

కాంతానికి టీ విషయమై విసుగు. నేను ఉపాధ్యాయ వృత్తిలో ఉండి కొద్ది వేతనంలో ఎట్లో సంసారము గడుపుతున్నాను. ఏదో వస్తే అందులోనే సంసారము గడుస్తున్నది. ఇందులో హవ్యం కవ్యం అల్లా ఉంచగా ఎన్నో ఖర్చులు. ఇటువంటి సమయంలో సొమ్ములు చేయించలేదని కాంతానికి విసుగు.

ఈ స్థితిలో ఈ బాధ పడలేక ఒక రోజు జమాఖర్చు ముందు వేసుకొని కూర్చున్నాము. ఏదైనా ఖర్చు తగ్గించటానికి వీలవుతుందేమో అని మా ఆశ.

పైనుంచి క్రిందికి పట్టీ చూచాను. అన్ని అవసరపు ఖర్చులుగా కనిపించినవి. బియ్యం ఉప్పు పప్పు విషయంలో వివాదం లేదు. ఇక మిగతా వాటిలో కొంచెము ఘర్షణ జరిగింది.

—నెలకు రెండు సబ్బుబిళ్ళలు-ఇవి మానేద్దాం. అని నేనన్నాను.

—సబ్బుబిళ్ళలు మానవలసిందే. అయ్యో ఖర్చులు అవు